
1984 దీపావళి కథల పోటీలో రు.650/- బహుమతి పొందిన

# తెల్లకాకి

ఆ రోజు –

నారాయణ నిద్ర లేస్తూనే యథావిధంగా కాకమ్మ మొగం చూచినాడు!

అయినా కానీ తనలాంటి ఒక మధ్య తరగతి కుటుంబీకుడికి ఉన్న ఊళ్ళోనే ఉండి బి. ఎ. వరకు చదువుకొనే అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వం.... భూసార సంరక్షణ శాఖను తనలాంటి వాళ్ళ కోసర మన్నట్లుగా ప్రారంభించి, అందులో తనకు ఉద్యోగా న్నిచ్చిన ప్రభుత్వం.... తనను మాత్రం మనిషిగా నిలబెట్టి తాను మాత్రం తటాలున పడిపోయింది!



అనుకోని విధంగా ఆ ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడించి మరొక ప్రభుత్వం గద్దె నెక్కింది!–

తానొక ఉద్యోగి ఏ ప్రభుత్వమైతే తనకేం? తన పని తనది ప్రభుత్వానికి విధేయుడై పని చేయ-వలసినది తన పని!– అని అనుకున్నాడు నారాయణ అయితే ఆ ప్రభుత్వం పుట్టుకతోనే 'పొదుపు! పొదుపు!' అని నినదిస్తూ పుట్టింది పుట్టుకతో వచ్చిన గుణం పుడకలతో పోవలసిందే కదా?– అందుకే ఆ ప్రభుత్వం పొదుపు పేర చాలా చాలా నిర్ణయాలు తీసుకొనింది 'అసలు భూమిలో సార ముంటే గదా సంరక్షించడానికి? ఉన్న సారాన్ని ఎప్పుడో తెల్లవాడు 'తెముల్చుకొని పోయెనే!' అన్న అభిప్రాయంతో భూసార సంరక్షణ శాఖను రద్దు చేసింది

పాపం! నారాయణ ఉద్యోగం ఊడిపోయింది!

నిద్ర లేస్తూనే కాకి మొగం చూస్తే ఆ దినమంతా కాగల కార్యాల్ని గంధర్వులే నిర్వహిస్తారని నారా-యణ నమ్మకం ఆది సటపటమైనది కాదు ఒక-నాటిది రెండు నాళ్ళది కాదు దాదాపు రెండు దశాబ్దా-

లకు పైబడి రెండేళ్ళుగా గుండెల్లో నాటుకొన్న నమ్మకం!

నారాయణ జీవితం రెండు దశాబ్దాలకు మునుపు మలి దశాబ్దంలో అడుగు పెడ్తున్న తొలి రోజుల్లో ఆఖరి అశ్వాసంలో ఉన్న అవ్వమ్మ మనవణ్ణి చేరదీసి చెకిళ్ళు నిమురుతూ చెవులో యిల్లు గట్టుకొని చెప్పింది- కాకమ్మను గురించి! అప్పుడు నారాయణ అవ్వమ్మ చెప్పిన కాకమ్మ కథను ఊకుడు కథ కంటే కూడా ఉత్సాహంగా విన్నాడు కండ్లు యింతింతలుచేసి విన్నాడు ఆ పై కండ్లు చికిలించి ఆలోచించినాడు ఆలోచనా ఫలితంగా అవ్వకు పరీక్ష పెట్టాలనుకున్నాడు ఆ మరుసటి రోజు నిద్ర లేచీ లేవడంతోటే యింటి ముందర చింత చెట్టుమీద చేరి కావ్ కావ్ మని అరుస్తున్న కాకమ్మ మొగం చూచినాడు

కాకమ్మ మొగం చూచినామన్న ధైర్యంతో నారాయణ దిన పత్రిక మొగంలో తలదూర్చిన తండ్రి ముగాన్ని ధీమాగా చూస్తూ, అయ్యా! అయ్యా! ఊళ్ళోకి కొత్త సినిమా వచ్చిందయ్యా! నా స్నేహితులందరు ఫస్ట్‌షో చూడాలంటున్నారు! అన్నాడు

"ఊఁ! ఫస్ట్ డే! ఫస్ట్ షో!! సెభాష్! వాళ్ళంతా పోతే నువ్వూ పోవాల్నా నాయనా!– బుద్ధుందానీకు? నిద్ర లేచీ లేవడంతోటే యిదేనా పాట? ఒళ్ళెట్లుందిరా పిల్ల వెదవా? వెళ్ళు వెళ్ళు వెళ్ళి చదువుకో! ...ని మాటల్తో వదిలిపెట్టకుండా వీపు సాపు చేసే ...నిషి మారు మాట్లాడకుండా అయిదు రూపాయల కొత్త నోటు చేతి కిచ్చేసరికి నారాయణ ఎగిరి గంతేసినాడు

అమాంతంగా ఎగిరి చెట్టు మీది కాకమ్మ కంటే ఆ కాకమ్మను గురించి ఏకరువు పెట్టిన అవ్వమ్మకు పాద నమస్కారం చేయాలనుకొన్నాడు అయితే మనసు ఊసరవెల్లిలా వెనక్కు ముందుకు ఊగిసలాడింది ...క్కటి జరగడం కాకతాళీయం కావచ్చు ఒకటీ రెండు వనరంగ మూడు అప్పుడు ఆలోచించవచ్చులే! అనుకొని తన ఆలోచనకు వాయిదా వేసున్నాడు నారాయణ! ఆ తరువాత రెండో ప్రయత్నానికి సమాయత్తచిత్తుడైనాడు

ఒక్క ఊపులో వంటింట్లో జొరబడినాడు పొగ నుల్లో సతమతమవుతున్న తల్లి ఎదుట నిలబడినాడు నిద్ర కళ్ళల్లో పొంగి పొర్లుతున్న ఆనందాన్ని ఆ తల్లి ఆశ్చర్యంగా చూస్తుంటే–

"మా అమ్మే! మా అమ్మ! బంగారు కొండ! ...న్నా డామె చెంపల్ని నిమురుతూ!

అవున్రాయినా! అవును మీ అమ్మ బంగారు కొండ ఎంత అరగదీసినా అరగలేదు ఎట్లా కరగసినా కరగలేదు అందుకని యిద్దో ఈ పాత్రల్ని ఎట్లా తోచి తోచి కరగదీస్తున్నా! అది సరేకానీ అసలు సంగతి చెప్పు బిడ్డా!

"పోమ్మా! నీకంటే అయ్యే నయం!"

"అవునుకదా మరి? ఈ చెంపా ఆ చెంపా వాయించకుండానే వాయించినంత పన్జేస్తాడు

ఏఁవీతే! అడగతానే అయిదు రూపాయలిచ్చినాడు రొమ్ము ముందుకు విరిచి, పెదవులపై తృప్తిని పూయించి, సగర్వంగా కొత్త నోటు చూపించినాడు నారాయణ

అయితే అయ్యగారి కీ పూట సినిమా ప్రోగ్రామన్నమాట ఈ కార్యక్రమాలతోనే సరిపోతుందా? లేక ఈపూటేదో పరీక్ష రాయాలన్నావే? చదువుకొనే దేమైనా వుందా?"

పరీక్ష మాట చెవిని పడేసరికి నారాయణ ఒక్క క్షణం అదిరి పడినాడు అంతలోనే తెల్లవారితో చూచిన కాకమ్మ మనసులో మెదిలింది నారాయణ కెక్కడలేని ధైర్యం వచ్చేసింది

అమ్మా! ఈ పూట పరీక్ష బ్రహ్మాండంగా రాస్తాను చూడమ్మా!, మా అమ్మే! మా అమ్మ బంగారు కొండంట! సాయంకాలం మా ఫ్రెండ్స్ అందరికీ టిఫిన్ చేసి పెడ్తుందంట! ఏమ్మా! చెప్పమ్మా" మూలుగును తోడు చేసి అడుగుతూ లెఫ్ట్ రైట్ అడుగు కదుతున్నాడు నారాయణ

అట్లాగేలే నాయనా!" అనిందా తల్లి – యిద్దరాడ పిల్లల తర్వాత మగ నలుసు కాబట్టి

ఆ మాట చెవిని పడడంతో నారాయణ మొగంలో పువ్వులు పూచినాయి వాటిని ముద్దులుగా మార్చి తల్లి కందించి వెళ్ళి పుస్తకాల ముందు కూర్చున్నాడు

నిజంగానే నారాయణ ఆ పూట పరీక్ష అద్భుతంగా రాసినాడు

అంతే! ఆ పూట బడి నుండి వచ్చీ రావడంతోటే అవ్వమ్మ పాదాలమీద సాష్టాంగ పడినాడు మనవడు దినమూ ఏదో ఒక చిలిపి చేష్టతో ఆట పట్టించే మనవడు అమాంతంగా పాద నమస్కారం చేయడంతో అవ్వమ్మ ఆనందం ఆ యిల్లు పట్టేదు ఆశీః ప్రవాహం ఆ తరువాత ఒకటి రెండు రోజులకు కానీ ఆగలేదు

అడిగీ అడగడంతోటే అయ్య అయిదు రూపాయలివ్వడం అమ్మ తనకు తన మిత్రులందరికీ కమ్మని టిఫిన్ చేసి పెట్టడం తాను పరీక్ష బ్రహ్మాండంగా రాయడం ఊళ్ళో కొచ్చిన కొత్త సినిమాను మొదటి రోజున్నే మొదటి ఆట చూడడం–అంతా కాకమ్మ మొగం చూచిన చలవే! అన్న నమ్మకం ఆ లేత గుండెల్లో బాగా నాటుక పోయింది!

అందుకే నారాయణ ఆ నాటి నుండి ఈనాటి వరకు కండ్లు నులుముకొంటూ నిద్ర లేచి, కండ్లు తెరుస్తూనే కాకమ్మ మొగం చూస్తున్నాడు

నారాయణ బియ్యే మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడైన తర్వాత నాలుగైదేండ్లు జీవనోపాధి కల్పించే కార్యాలయం చుట్టూ పట్టు విడువని విక్రమార్కుడిలా తిరిగినాడు తన యింటినుండి ఆ కార్యాలయం వరకు ఉన్నదారి తాను నడిచి నడిచే బాగు పడిందన్న నమ్మకం ఆ కార్యాలయాధికారులకు కలిగిన పిమ్మట అతనికి భూసార సంరక్షణ శాఖలో ఉద్యోగం దొరికింది ఉద్యోగం వచ్చీ రావడంతోటే అందాలరాశి ఒకర్తై అర్ధ శరీరం నాది!' అన్న హారంతో నారాయణ జీవితంలో భైరాయించింది ఆమె గడపలో కాలూనిన ఏడాదికే యింటి గోడలు జోలి పాటల్తో ప్రతి ధ్వనిస్తున్నాయి

'ఇదంతా కాకమ్మ మొగం చూచిన చలవే! అని నారాయణ నమ్మకం

తనకు జరిగిన యింత మంచిని చూచి ఆనందించడానికి అవ్వమ్మ ఈనాడు లేదు ముని మనుమడి ముద్దుల రుచి చవి చూచే అదృష్టానికి ఆ ముసల్ది నోచుకోలేదు ఉన్నట్టుండి ఒకనాడు చెప్పకుండా చెందకుండా గుడ్డెక్కి పొయ్యింది

ఆ రోజు నారాయణ కంటికి కడవడుగా ఏడ్చినాడు!

అయితే పెద్ద కర్మ రోజు ఎవరు పెట్టినా కూడు ముట్టని కాకమ్మ తాను పెట్టేసరికి తనివిదీర తినింది తింటూ తింటూ నారాయణ వైపు ఎంతో ప్రేమగా చూచింది అది చూచేసరికి నారాయణ కన్నులు చెమ్మగిల్లినాయి అవ్వమ్మను కాకమ్మలో ఊహించుకొని నారాయణ చేతులెత్తి నమస్కరించినాడు కూడా!–

ఆరోజు నుండి నారాయణ నమ్మకం మరీ బలపడిపోయింది






ఇటీవల విజయవాడ ఫుట్‌వేర్ డీలర్స్ అసోసియేషన్ ప్రారంబ సభలో ప్రసంగిస్తున్న ముఖ్య అతిది శ్రీ కె ఆర్ కె మూర్తి (ఎ పి హెవీ మెషినరీ అండ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఉపాధ్యక్షులు మరియు మేనేజింగ్ డైరెక్టర్) నగర మేయర్ శ్రీ లంకా గోవిందరాజులు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జె సుందర కృష్ణ నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ వెల్లంకి కృష్ణ మోహన్‌రావు నగర డెప్యూటీ మేయర్ శ్రీ జె సుబ్బరాజుగార్లని కూడా చిత్రంలో చూడవచ్చు

## తెల్లకాకి

నారాయణ ఆఫీసు బయల్దేర్తాడు బయల్దేరిన వేళా విశేషమేమో మరి?– ఒక్కొక్క రోజు వరసగా వంద కాకులు కంట పడ్తాయి కంటపడిన ప్రతి కాకమ్మకూ తన భక్తి ప్రపత్తులు చాటుకొంటూ సావదానంగా వెళ్ళేసరికి ఆలస్యమవుతుంది

ఆఫీసుకు ఆలస్యంగా వేళ్తే చీవాట్లు తప్పవు ఆ చీవాట్లైనా వంచిన తలెత్తకుండా బరించగలడు కానీ నారాయణ కంటె పడిన కాకమ్మను మాత్రం నిర్లక్ష్యం చేసి ముందుకు పోలేదు!

ఆరోజు –


నిద్ర లేస్తూనే కాకమ్మ మొగం చూచి కూడా ఉద్యోగం ఊడిపోతే నారాయణ కాకి దోశ నాకంగా విలపించినాడు ఈ నిరుద్యోగ పర్వాన్ని నిర్వహించడ మెట్లా? అని ఆలోచనలో పడినాడు ఇక కాకి మొగమే చూడదనుకొంటూనే మళ్ళీ అలవాటు మేరకు నిద్ర లేస్తూనే కాకమ్మ మొగం చూస్తున్నాడు

అయినా నిరుద్యోగపర్వంలో ఎన్ని వ్యాస ఘట్టాలో?

నిద్ర లేస్తూనే పసివాడి పాల కొక ఘట్టం కాఫీ నీళ్లకొక ఘట్టం, పది గంట లైతే మార్కెట్టుకు వెళ్ళడం ఒక ఘట్టం మధ్యాహ్నమైతే ఎసట్లోకన్ని బియ్యానికొక ఘట్టం ఆ పూట ఎట్లానో ఒకట్లా గడిచిందనుకొంటే – ఆ మరుసటి రోజుకు ఊరిమీద-పడి అప్పు పుట్టించుకోవడమొక ఘట్టం! – ఈ ఘట్టాలన్నీ దాటాలంటే ఆ వినాయకుడే దిగి వచ్చి-నంత పని అవుతూ 'ఉంది' –

వినాయకుడు దిగి రాలేదు తానీ ఘట్టాల్ని దాట-లేదు నారాయణకి సంగతి బాగా తెలుసు అందుకే ఏనాడో ఒకనాడు రాత్రికి రాత్రే ఊరు దాటి పోవా-లనుకొంటాడు తండ్రి దగ్గరికి వెళ్ళిపోతే బాదలు కొంతవరకు తగ్గుతాయని భ్రమ పడ్తాడు

అయితే అక్కడ తండ్రి మాత్రం సుఖ డోలికల్లో ఊరేగుతున్నాడా?



లేదే?

తాను బియ్యే వరకు వెలిగించి గుమాస్తాగిరి సాధిస్తే ఆయన మెట్రిక్యులేషన్ చదువుతోనే గుమాస్తా అయినాడు అందరి తల్లో నాలుకని-పించుకొంటూ వంచిన తలెత్తకుండా రెండు దశాబ్దాలకు పైబడి పనేజేస్తే ఆయన హెడ్ గుమాస్తా అని-పించుకొనేసరికి హెడ్ పండిపోయింది ముప్పు తిప్పలు పడి నలుగురు కూతుర్లలో ముగ్గుర్ని గడప దాటించేసరికి పండిన తల మరీ పండి వంగిన నడుము మరీ వంగిపోయింది ఆయన పంచన చేర్తే?– వెళ్ళితే ఒక సమస్య వెళ్ళకపోతే ఆ ఊళ్ళో దినగండం నూరేండ్లుగా బతుకు గడపడం ఒక సమస్య ఇక ఏం చెయ్యాలో అని ఆలోచిస్తున్న తరుణంలో నారాయణ చెవిని పడింది పిడుగు-లాంటి వార్త!

కొత్తగా గద్దె నెక్కిన ప్రభుత్వం తాను ప్రారం-భించిన పొదుపు ఉద్యమంలో భాగంగా ప్రభుత్వో-ద్యోగుల వయో పరిమితి యాభై అయిదేండ్లకే పరిమితం చేసింది ఈ దెబ్బతో తన తండ్రి ఉద్యో-గానికి ఉద్వాసన మరో మూడేండ్లు ముందు కొచ్చింది

గోరు చుట్టుపై రోకటి పోటు!

ఏది దారి? ఇంకేది దారి? అని ప్రతి రోజు ఆలోచిస్తున్నట్లే ఆ రోజు కూడా ఆలోచిస్తూంటే పొద్దు గూట్లో పడింది

రెండేండ్ల అర్భ బాల బిడ్డ ఆకలికి యేడ్చి యేడ్చి అట్లానే సొమ్మసిలి పడుకొన్నాడు వాడి ఆకలిని తీర్చ-డానికి తల్లి దగ్గర పాలు లేవు కొని తేవడానికి చేతిలో పైసల్లేవు తన ఉద్యోగమే కాకుండా తండ్రి ఉద్యోగం కూడా పోతుందనుకొంటూ పొగులుతున్న భర్తను పలకరించడానికి కూడా ఆ యిల్లాలికి ధైర్యం చాలడం లేదు కొడుకు పక్కన కూర్చుని గోడకు చేరగిలపడివుంటే ఆమె కండ్లల్లో నీళ్ళు కాల్వలు

## ఢాం....మ్మని ప్రేలినట్లు?

క్లాసు ప్రోగ్రస్‌లో నిల్ అయి
పబ్లిక్‌లో క్లాస్ సంపాదించిన
విద్యార్థిని చూడగానే-
'టుస్'మని పువ్వులొచ్చి
ఆగిపోయిన టపాకాయ హఠాత్తుగా
ఢాంమ్మని ప్రేలినట్లనిపించింది!

–ఎస్.వి.ఆర్. సత్యనారాయణమూర్తి

## తెల్లకాకి

కట్టాయి ఏడుస్తూ ఏడుస్తూ ఎప్పుడో ఆమె పొళ్ళు మరిచింది

ఆ రాత్రి నారాయణ కంటి మీద రెప్ప పడలేదు కంటి మీద రెప్ప పడలేదని కాలం ఆగలేదు ఆగని కాలంతో కలిసి ఆలోచనలు పగ్గాల్లేని గొడ్లల్లాగ పరుగులు తీస్తున్నాయి

తూర్పున పట మెగిరింది!

నారాయణ కటుంబాల్లాంటి కుటుంబా లెన్నో ఈ దేశంలో కలగలిసి కుమిలి కుమిలి యేడుస్తుంటే ఎర్రబారిన కండ్లల్లోని ఎరుపు రంగును తాత్కా-లికంగా అరువు దెచ్చుకొన్న తూర్పు దిక్కు అరుణ కాంతులతో అలరారుతూ ఉంది

చెట్లమీది కాకులు గోల చేస్తున్నాయి!

కాకమ్మ అరుపు చెవిని పడేసరికి ఎగిరిపడి లేచి-నాడు నారాయణ!

కండ్లు నులుముకొంటూ లేచి కండ్లు తెరు-స్తూనే కాకమ్మ మొగమే చూచినాడు చూస్తూ 'ఈ దిన గండం గట్టెక్కించు తల్లీ!' అని నమస్క రిస్తూంటే 'టెలిగ్రాం సార్!' అన్న పిలుపు చెవి పడింది గబ గబ వెళ్ళి వాకిల తలుపు తీసి టెలిగ్రా చేతి కందుకొన్నాడు ఆ టెలిగ్రాం చదువుకొంటు తిరిగి వచ్చి లేచిన చోటనే కూలపడినాడు!

ఏంవండీ? ఏంవయిందండీ? ఎక్కడినుండం టెలిగ్రాం?' అంటూ నారాయణ సతీమణి నాగమ ఎదురుగా నిలబడి అడుగుతూ ఉంది

ఒక్కసారి నారాయణ తలెత్తి ఆమె మొగంలో చూచినాడు ఆమెను చూస్తూంటే ఆతని కండ్ల గిర్రున నీళు తిరిగినాయి గభాలున రెండు అ చేతుల్తో మొగాన్ని కప్పుకొని కుమిలి కుమి ఏడుస్తున్నాడు

నాగమణి యించుమించు అదే స్థితిలో టెలిగ్రా చేతి కందుకొనింది

ఓరి భగవంతుడా! ఎందుకయ్యా మామీద నీ కిం కసి? ఉన్నోళ్ళ నొదిలిపెట్టి మాలాంటి బతుకు చెలగాటా లాడుతున్నావే? – లేకుంటే ఈ వయస్సు మాంవగారికి హార్ట్ అటాక్కా? ఉన్న యేడుపు యింకొక యేడుపు తోడా? భగవాన్! ఈ చిత్రహిం పెట్టేదానికన్నా మా ముగ్గుర్నీ ఒక్క సారిగా

మణీ!" గద్గద స్వరంతో అరిచినాడు నారాయణ

ఏవండీ? లేకుంటే ఎం"ఎకండీ ఈ పా బతుకులు మనల్ని మనం ఉద్ధరించుకోలే ఇంకొకర్ని ఉద్ధరించలేం!"

నిజమేననుకో! కష్టాలు మనుష్యులకు రాకుం మాకులకా వస్తాయా? పరిస్థితిని తట్టుకొ నిలబడాల్నె కానీ తన మాటలు తనకే ఎబ్బెట్టు వినిపిస్తుంటే నారాయణ మాటల్ని పొడిగించ నోరు మూసుకొన్నాడు


నాగమణి కండ్లు వాగులై వరదలు కట్టడా సిద్ధపడుతున్నాయ్!

'ఏంవండీ? ఎకా ఎకిని ఎలబారి పోవాల్సిం గదండీ? యిప్పుడేం చెయ్యాలి? అయినా మాయదారి గుండె జబ్బు ఆయనకే రావాల్నా?

'అవును మణీ! ఆయనకు రాకుండా యింకెవ కొస్తుంది చెప్పు? – నానా అవస్థలు పడి నన చదివించినాడు ముగ్గురి కూతుళ్ళకు పెండ్లిండ చేయించినాడు ఇంకొక్క అమ్మాయి ఉంది ఇంక మూడేండ్లు సర్వీసుంది ఈ మూడేండ్లల్లో దా కట్నా మూడు ముళ్ళేసి చేసిన బాకీలు తీర్చుదామన కొన్నాడు ఇంతలోనే ఈ ప్రభుత్వం పుణ్యం కట్టు కొనింది ఆ షాక్ నుండి తట్టుకొని నిలబడాలం ఆయన నానా గడ్డి కరిచి నాలుగ చేతుల్తో సం దించి అయినా ఉండాలి లేకుంటే – తాత ముత తలు సంపాదించి పెట్టిన తరగని ఆస్తి అయి ఉండాలి అదీ లేదు ఇదీ లేదు ఏంవీ లేని బతుకు ఏంవవుతుంది చెప్పు?

బాబు గుక్క పట్టి యేడుస్తున్నాడు

బదులు చెప్పే ఓపిక లేక, ప్రభుత్వాన్ని నిందిం



శక్తి అసలే లేక ఆమె చేయగలిగిన ఒక్క పని చేయడానికి ఉపక్రమించింది అది బాబును సముదాముంచడం లాలింపులకు బేలింపులకు ఆకలి లొంగి పోయేటట్టుగా ఉంటే యింకేముంది?

ఏమి చెయాల్నో తోచక ఆ యిల్లాలు ఏసుక్కొంటూ ఉంది

నారాయణ దండెం మీద షర్టు తీసి వేసుకొని బయటికి నడిచినాడు

* * * * *

ఆ వీధి చివర్న ఒక టీ అంగడి!

ఆ అంగడి ముందు కూర్చుని చూస్తే అక్కడినుండే మూడు దిక్కులకు మూడు రోడ్లు బయలుదేరినట్లుంది

అందుకే ఆ మూడు వీధుల్లోని కాఫీ గత ప్రాణులు ఆ అంగడి ముందర అయిదు గంటలకే హాజరవుతారు ఆ అంగడి ముందు వేసిన బెంచీలమీద తీరిగ్గా కూర్చుని ముప్పై అయిదు పైసల సింగిల్ కాఫీని దర్జాగా సిప్ చేస్తూ యాభై పైసల దిన పత్రికల్ని అటు నుండి యిటు, యిటు నుండి అటు తిరగేస్తుంటారు

నారాయణ టీ అంగడి ముందర నిలబడినాడు

ఎవరి కేమి కావాల్నో టీ అంగడివాడి కెరుకే – నారాయణ టీ అందుకొన్నాడు అందుకొన్న వేడి వేడి టీ ని ఆర్పి ఆర్పి తాగుతున్నా తన తల నిండుకు ఆలోచనలే!

## తల్లకాకి

తండ్రి హాస్పిటల్లో ఉన్నాడు అమ్మ ఒక అమాయకురాలు సుఖాల్లో పొంగి పోవడం కష్టాల్లో కుంగి పోవడమే ఆమె తత్వం తోడుకు చెల్లెలొకటి అది అంతకంటే అమాయకురాలు ఆ గుండె జబ్బు మనిషిని హాస్పిటల్లో చేర్పించి ఎన్నెన్ని తిప్పలు పడుతున్నారో?–

ఆలోచించే కొద్దీ నారాయణ మనస్సు పరి పరి విధాల పోతూ ఉంది వెంటనే బయల్దేరమని మనస్సు తొందర పెడ్తుంది డబ్బు! అదే లేదు అయితే యేం చెయ్యాలి? అని ఆలోచిస్తూ ఉంటే నారాయణ మనస్సులో తళుక్కున ఒక ఆలోచన మెరిసింది

ఏది యేమైనా సరే!– అదొక్కటే మార్గం అయితే గుండె గుభిక్కు మనింది అయినా తప్పదు!

నారాయణ తన నిర్ణయంతో తాను మలగులాలు పడ్తూంటే టీ అంగడి మనిషి అరవై అయిదు పైసలు వాపసు యిచ్చినాడు ఆ పైసల్ని అట్లానే చేతిలో పట్టుకొని నారాయణ అంగడి వాని వైపు తదేకంగా చూస్తున్నాడు ఆ చూపుల్తో అంగడి వానికి సందేహం కలిగింది అందుకే–

ఎందు కట్లా చూస్తున్నావే? అని అడిగినాడు

"మిగతా చిల్లర?

ఎంత నువ్విచ్చింది?

'రెండ రూపాయలు

బలే బాగుందయ్యా యవ్వారం! రూపాయిచ్చి రెండ్రూపాయ లంటున్నావే?

'నిద్ర లేచి నోట్లో సరిగ్గా నీళ్ళు కూడా పొయ్యలేదు నీతో అపద్దం చెప్తున్నా నంటావా?

'అయితే నేన్జెప్తున్నానా?

నువ్వు చెప్తున్నావని నేన్జెప్పలా!– ఒకసారి బాగా గుర్తుకు తెచ్చుకో మంటున్నా!– నే నిచ్చింది రెండ్రూపాయలే!

ఏందయ్యా గుర్తుకు తెచ్చుకుండేది?– నువ్విచ్చిన్నోటు! ఎట్టుణ్ణో సూశ్ణా? నల్లగా మసిబారి నలిగి పొయ్యుండె గదయ్యా?– తాకితే సినిగి పొయ్యేటట్టుంటే బాగా సూసే గదా నేను లోపలేసుకుణ్ణింది

ఈ డబ్బు సాక్షిగా చెబుతున్నా! నే నిచ్చింది మాత్రం రెండ్రూపాయలే! నువ్వు నమ్మితే నమ్ము నమ్మకపోతే పో! చేతిలో డబ్బుల్ని చూపిస్తూ సత్యం చేసినాడు నారాయణ

'సీసీ! యదవ డబ్బు! రూపాయి కోసరం సత్తెం చేస్తాడా? రొండ్రూపాయలే యిచ్చుంటాడు ఈ తొందర్లో నువ్వు మర్చిపొయ్యుండొచ్చు గదా?

అపద్దం చెప్పాలనుకుంటే రెండు రూపాయలనే ఎందుకు చెప్పాలి? అయిదో పదో అని కూడా చెప్పొచ్చుగదా?


టీ అంగడి ముందర చేరిన లోకులు తమ లోక జ్ఞతను ప్రకటించుకున్నారు

అంగడతనికి అరికాలి మంట నెత్తికెక్కింది!


SILVER SHINE

STAINLESS STEEL
WATER FILTER
EXPORT QUALITY

Made of 26g Imported Stainless Steel Sheet




- HYGIENIC
- DURABLE
- ELEGANT
- EASY TO CLEAN
- UNIQUE CANDLE

SILVER SHINE GIVES YOU Clean Pure Germ Free Water and Safeguards yourself from the Diseases spread by water

AVAILABLE IN 4 SIZES
16, 24, 36 & 48 LITRES

Distributors for A P
GUPTA STEEL PALACE
1-8-27/12, 13, CHIKKADAPALLY, HYDERABAD.
Phone: 62463



రుచికి, సువాసనకు మరియు పొదుపుకు
లోటస్ ఫ్రెంచికాఫీ పౌడరును
ఎల్లప్పుడు ఉపయోగించండి




తయారు చేయువారు
లోటస్ ట్రేడింగు కంపెనీ
చిక్కడపల్లి, హైదరాబాదు. 500020

ఇద్దో యీ అమృతం సొచ్చిగా ' అనబోతుంటే ఆతని పక్కన్నే నిలబడుకొన్న ఆతని అర్ధాంగి గబుక్కున ఒక చేత్తో ఆతని నోరు మూసి, యింకొక చేత్తో రూపాయ నోటిత్తి నారాయణ చేతి కిచ్చింది

మంచి పన్జేసినావమ్మా! యదవ రూపాయ కేంటి సత్తేలు బాసాలు! దీంతో కొంపలు మునిగి పోబొయ్యేదీలే! మిగిలి మిట్టన పడబొయ్యేదీలే!

కర్మ సిద్ధాంతంలోని మర్మాన్ని కమ్మగా వినిపించాయి కొన్ని గొంతుకలు

ఆ ప్రక్కన చెట్టు మీది కాకులు 'కార్ కార్' మని అరిచినాయి

నారాయణ ఒక్కసారి చెట్టు వైపు చూచి కాకమ్మకు మనస్సులోనే నమస్కరించుకొని గిరక్కున వెనక్కు తిరిగి వంచిన తలెత్తకుండా ముందుకు నడిచినాడు అయిదో నిముషానికి యింట్లో అడుగు పెడ్తూ, మణీ అని పిలిచినాడు ఏడుస్తున్న బాబును యేదో విధంగా సముదాయించాలని ప్రయత్నిస్తున్న ఆ యిల్లాలు ఏవండీ?' అంటూ వచ్చి ఎదుట నిలబడింది

ఇద్దో యీ రూపాయి తీసుకో!'

తెల్లార్తాళకే ఖర్మ! ఎవరి ముందు చెయ్యి చాపినారండీ?'

చెయ్యే చాపినానో! జేబే కొట్నానో? నీ కెందు కదంతా? వెళ్ళు వెళ్ళి కాసిన్ని పాలు దెచ్చి ఆ బిడ్డకు తాగించు

ఆ యిల్లాలు భర్త అకారణ కోపానికి ఒక్క క్షణం బిత్తరపోయింది. ఆతరువాత చేత వాక్కయింది అంతలోనే సర్దుకొని పాల చెంబు చేతి కందుకొనింది మారుమాట్లాడకుండా బయటికి నడిచింది

ఆమె యింటి గడప దాటిందో? లేదో? నారాయణ రెండు చేతులతో ముఖాన్ని కప్పుకొని 'ఎంత హీనస్థితికి దిగజారుస్తున్నావురా బగవంతుడా!' అని బోరుమన్నాడు

*　　　*　　　*

గంట తొమ్మిదయింది

తూర్పు దిశలో కర్మ సాక్షి కన్నెర్ర చేస్తున్నాడు

బుజ్జోడు కడుపార పాలు తాగి బజ్జున్నాడు

పేగు తెంచుకొని పుట్టిన బిడ్డ పేగులు చల్లబడితే కన్నపేగు కండ్లల్లో తృప్తి తొణికిస లాడ్తూ ఉంది

గోడకు చేరగిలపడి ఆలోచనల్తో సతమతమవుతున్న నారాయణ కలగని మేల్కొన్నట్టు ఎగిరిపడి నట్టు లేచినాడు టెలిగ్రాం కాగితాన్ని మడిచి జేబులో పెట్టుకొన్నాడు 'మణీ! యిప్పుడే వస్తున్నా!' అంటూ బయల్దేరాడు

ఎంతో ధీమాగా బయల్దేరినాడే కానీ నారాయణకు బిక్కు బిరికి వెలిబిరికిగానే ఉంది తన ఆలోచనా పర్యవసానం యే పరిణామాలకు దారి తీస్తుందో? అని తటపటాయిస్తూనే ముందుకు నడుస్తున్నాడు

కరెంటు స్థంభం మీది కాకి 'కార్ కార్' మని అరిచింది

నారాయణ ఒక్క క్షణం నిలబడినాడు కరెంటు స్తంభం మీది కాకి వైపు చూచినాడు కుడి చేతి ముని వేళ్ళని ముద్దుగా చెంపలకు తాటించుకొన్నాడు మనస్సులోనే నమస్కరించుకొని ద్విగుణీకృతమైన ధీమాతో ముందుకు నడుస్తున్నాడు

అది ఒక సుమారుపాటి పట్టణం

ఆ పట్నాని కది పెద్ద బజారు ఆ పెద్ద బజారుకంతా అదొక పెద్ద అంగడి ఆ అంగడి ముంద రెప్పుడూ ఒక చిన్న సైజు సంత జరిగినట్టుంది

ఆ అంగడి ముందు నిలబడినాడు నారాయణ!

మనస్సు వెనక్కు లాగుతూ ఉంది పరిస్థితులు ముందుకు నెట్టుతున్నాయి ఈ వైరుధ్య భావంలో నుండి బయట పడడానికి రెండే రెండు నిముషాలు!

నిండా మునిగిన వానికి సముద్రం మోకాటి లోతు!!

నారాయణ ఒక్క క్షణం ఆలస్యం చెయ్యలేదు గబ గబ జనాన్ని చీల్చుకొంటూ లోనికి వెళ్ళినాడు ఏఁవండీ! మిమ్మల్నే! ప్లీజ్! చాలా అర్జంటండీ! గ్లూకోస్ బిగ్ సైజ్ ప్యాకెట్టు ఒకటి ఫ్యామిలీ సైజు ఓవల్టిన్ డబ్బా ఒకటి యిచ్చేస్తే నే వెళ్ళతారండి!' ఎవరో వెంట పడి తరుముతున్నట్టు ఆతురత ప్రకటించినాడు నారాయణ

అత డడిగిన వస్తువులు రెండు క్షణాలమీద కౌంటర్ చేరుకొన్నాయి బిల్లు వేసే వ్యక్తి బిల్లు వేసి, ఆ బిల్లును శెట్టిగారికి అందించినాడు అప్పటికే నారాయణ అక్కడ తయారుగా నిలబడి ఉన్నాడు

ఈ బిల్లెవర్ది? ఊఁ! డబ్బివ్వండి!"– తన ముందు చేరిన రద్దీని తెమల్చాలన్న అభిప్రాయంతో శెట్టిగారు హడావిడి పడ్తున్నాడు

"ఇప్పుడే యిచ్చినాను గదండీ!" నింపాదిగా అన్నాడు నారాయణ

ఈ బిల్లు తాలూకు డబ్బిచ్చినారా? స్వాధీనంలో వుండే మాట్లాడుతున్నారా?"

అగ్గిమీద గుగ్గిలమైనాడు శెట్టిగారు!

"ఏఁవండీ? మాటలు కాస్త జాగ్రత్తగా రానీయండి స్వాధీనం లేకుండా నేను మీ అంగడికి రాలేదు స్వాధీనం లేకుండా మీవద్ద నేను వంద రూపాయల నోటివ్వలేదు మీరే కాస్త స్వాధీనాన్ని కొచ్చి గుర్తు చేసుకోండి '

మెత్త మెత్తగానే దబాయిస్తున్నాడు నారాయణ

'వంద రూపాయలా?

"అబ్బె! కాదు కాదండీ! ఒక్క రూపాయ నోటు!!– ఇది రామరాజ్యం ఈ రాజ్యంలో ఒక్క రూపాయ నోటిస్తే యిద్దో ఈ సామాన్లన్నీ వచ్చేస్తాయి!"

వెళాకోళాని క్కూడా వేళా పాళా ఉండాలయ్యా!"

'అదే నేనూ అంటా ఉండేది!

ఒకరికి మించి ఒకరు రెచ్చిపోతుంటే మూడో మనిషి తల దూర్చడం తప్పదు అందుకే–

"ఎందుకండీ అలా రెచ్చిపోతారూ? సావకాశంగా గుర్తు దెచ్చుకోండి పొరపాటు ఇరు పక్షాలకు సంబంధించింది కదండీ!"


మొగుడు చచ్చి మొత్తుకుంటూ వుంటే ఎవడో రాళ్ళు వేసినట్టుంది సార్ వ్యవహారం!– నిద్ర లేచి ఎవురి మొకం చూచినానో యేమో?– నా కర్మ కొద్దీ యిద్దో యీ టెలిగ్రాం చూడండి సార్!– మా నాన్నకు హార్ట్ అటాక్కంట!– నా దగ్గర అంతంత మాత్రంగా ఉంటే పక్కింట్లో అప్పు దెచ్చుకొన్నానండీ?"

ఆ మాట అంటూంటే నారాయణ గొంతు బొంగురు పోయింది

అక్కడ చేరిన వాళ్ళందరి దృష్టి నారాయణ వైపు మళ్ళింది అది గమనించినాడు నారాయణ

"చూడండి! మీరే చూడండి ఈ టెలిగ్రాం చూడండి ఈ పరిస్థితుల్లో అప్పరాల్ వంద రూపాయల కోసం అబద్ధం చెప్తానాండీ!"

శెట్టిగారి తల దిమ్మెక్కడంతో రెండు చేతుల్తో తల పట్టుకొని ఆలోచిస్తున్నాడు అదీ ఒక కంట గమ-



నించినాడు నారాయణ

"ఈ ప్రభుత్వం కట్టుకొన్న పుణ్యమండీ యిది! గవర్నమెంటు సర్వీసును యాభై అయిదేండ్లకే పరిమితం చేసినారా? ఆ మాట చేవిన పడేసరికి షాక్!"

నారాయణ కండ్లల్లో నీళ్ళు చెంపలమీద జారి బొట్లు బొట్లుగా కింద పడుతున్నాయి

"ఏంవి గవర్నమెంటో పాడు గవర్నమెంటు!– ఉండేదంతా ఉండంగా ఉద్యోగస్థులమీదే పడింది ఇట్లా ఎంతమంది నిలవన కూలిపోయినారో యేవో పాపం! వీళ్ళందరి ఉసురు కొట్టక పోతుందా?

"ఇట్లా గదండీ తగిలిన కాలికే తగలడవంటే!– అక్కడేంవో తండ్రి గుండె జబ్బుతో గింజాకుంటా వుంటే యిక్కడీ గుంజులాట! బాగుండ్లా?"

అక్కడ చేరిన జనం తల కొక్క తీరుగా సానుభూతి ప్రకటిస్తున్నారు

నారాయణ కాస్త ధైర్యాన్ని పుంజుకొన్నా నీళ్ళు నములుతూ కన్నీరు కారుస్తున్నాడు

"అయ్యా! శెట్టిగారూ! ఎందుకు దీని కింతగా ఆలోచిస్తున్నారు! మీ స్థోమతు కిదేంత?– కాకికి కాకరించి ఉమ్మినంత! – అతన్ని చూస్తుంటే బాగా చదువుకొన్న వాడుగా కన్పిస్తున్నాడు పైగా యిబ్బందిలో ఉన్నాడు! "

"అదిగాదండీ నే ననేది "

"అది గాదు ఇది గాదనే మాటల్ని వొదిలి పెట్టండి కష్టంలో వున్న ఒక వ్యక్తి మీ దగ్గరికి డొనేషన్‌కే వచ్చినాడనుకోండి!"

"అది వేరే విషయం "

"అదే యిదనుకోండి అంగడి ముందర అనవసరమైన రచ్చ అక్కడ పారేసి పొమ్మనండి'– ఒక సహృదయుడు చొరవ చేసుకొన్నాడు

శెట్టిగారు మారు మాట్లాడకుండా మిగతా చిల్లర్ని, సామాన్లని విసిరి పారేసినట్లు పక్కకు నెట్టి 'ఊఁ! తీసుకోండి' అన్నాడు

'అమాటనడమే చాలు!' అన్నట్లుగా నారాయణ ఆ సామాన్లని, డబ్బుని చేతికందుకొన్నాడు అందరివైపు కృతజ్ఞతా పూర్వకంగా ఒక్క చూపు చూచినాడు ఆ మీదట వంచిన తలెత్తకుండా ముందుకు నడచినాడు

* * *

రాత్రి!–

నల్లని కొండల్ని నుగ్గుగా నలగ్గొట్టి వెదజల్లినట్లున్న చీకటి అక్కడ యిక్కడన్న తారతమ్యం లేకుండా విస్తరిల్లి నారాయణ గుండెల్లో కూడా చోటు చేసుకొనింది ఆ చీకటిలో రవ్వంత వెలుగు కోసర మన్నట్లుగా ఆ రాత్రంతా నారాయణ కన్నులు చించుకొని చూస్తున్నాడు

అలుపు నొలుపు ఎరక్కుండా ఆ రైలు పరుగులు తీస్తునే ఉంది!

ఆ రాత్రంతా రైల్లో గడిపి భల్లుమని తెల్లవారే సరికి తన ఊళ్ళో దిగినాడు నారాయణ ఆదరా బాదరా బయటపడి రిక్షా ఎక్కి యిల్లు చేర్నాడు ఇంట్లో అడుగు పెట్టూనే ఎదుట పడిన అమ్మను చూచి 'అమ్మా!' అంటూ కుప్పగా కూలిపోయినాడు

తల్లిని చూచి కొడుకు కొడుకును చూచి తల్లి తల్లీ కొడుకుల్ని చూచి యింటి కోడలు కోడలి చంక బిడ్డ – ఒకర్ని చూచి ఒకరు ఎలుగెత్తి ఏడుస్తున్నారు

అప్పటికి నారాయణ అక్కలు, చెల్లెళ్ళు, బావలు చుట్టూ చేర్నారు

అందరు కలిసి తల కొక విధంగా సముదాయిస్తూంటే ఏడుపు ఎక్కిళ్ళుగా మారింది నారాయణ తన్ను తాను నిగ్రహించుకొన్నాడు

ఏంవిటమ్మా ఈ ఘోరం? కన్న కొడుక్కి కంటి చూపు కూడా లేకుండా చేసినారే? ఎందుకమ్మా యింత అన్యాయాని కొడిగట్టారు?"

బదులు చెప్పలేక తల్లి కుమిలి కుమిలి ఏడుస్తూ ఉంది

బావా! ఆ మాట నన్నడుగు బావా! ఏం చెయ్యమంటావ్ చెప్పు? టెలిగ్రాం యిచ్చి మూన్నాళ్ళయింది!"

'మూనాళ్ళయిందా?" అని ఆశ్చర్యంగా అంటూ టెలిగ్రాం కోసం వెదుకుతున్నాడు నారాయణ

'అప్పటికీ ఒక్క రాత్రి, ఒక్క పగలు ఎదురు చూచినాం బావా!– యిరుగు పొరుగు పోరు పడలేక యింట్లో శవాన్ని పెట్టుకొని ఉండలేక "

నాకు నిన్న తెల్లవారే అందిందే!" అంటూ టెలిగ్రాంను పరిశీలిస్తున్నాడు నారాయణ ఆఫీసు అడ్రసుకు యిచ్చిన కారణాన అది ఊరంతా సర్వే చేసుకొని వచ్చి చేరేటప్పటికి దినాలు మార్నాయి

నారాయణ నిర్విణ్ణుడైనాడు

ఆరోజు నుండి తల్లిని కొడుకు సముదాయిస్తున్నాడు కొడుకును తల్లి సముదాయిస్తూ ఉంది వీళ్ళిద్దరూ ఏడుస్తుంటే కోడలు ధైర్యం చెబుతూ ఉంది ఆ కోడలు కూడా ధైర్యాన్ని కోల్పోతే ఆడబిడ్డలు ఓదారుస్తున్నారు అయినా ఆ యింట్లో నుండి ఏడుపు తెంపులు తెంపులుగా వినిపిస్తూనే ఉంది

ఆరోజు పెద్ద కర్మ!

పిచ్చయ్య శాస్త్రులు చెప్పినట్లంతా విని, విన్నట్లంతా చేసి నారాయణ పితృ దేవుడికి కర్మ క్రియలు నిర్వహించినాడు

ఆ తరువాత కాకికి కూడు పెట్టమన్నాడు శాస్త్రులు

అరటి ఆకులో కూడు పెట్టుకొని, ఆ అరటాకును రెండు అర చేతుల్లో అతి జాగ్రత్తగా పట్టుకొని నారాయణ కాకిని వెదుక్కొంటూ బయల్దేరినాడు వెంట ఒక మనిషి చెంబుతో నీళ్ళు తెస్తున్నాడు నారాయణ నడుస్తూ నడుస్తూ ఉండి ఒక చెట్టు మీద కాకమ్మ కంట పడేసరికి నిలబడినాడు వెంట వస్తున్న మనిషి చెంబులో ని నీళ్ళు నేలమీద చల్లినాడు

ఆ స్థలం పవిత్ర మయిందన్నమాట!

నారాయణ అరటాకును ఆ పవిత్ర స్థలంలో పెట్టాడు

చెట్టుమీది కాకే ఎగిరివచ్చి ఆకు ముందు వాలింది

నారాయణ చేతులెత్తి నమస్కరించడానికి సిద్ధపడుతున్నాడు

అయితే ఆ కాకి అన్నం ముట్టుకుంటే ఒట్టు! ముట్టలేదు సరిగదా? నారాయణ వైపే తీక్షణంగా చూస్తూ ఉంది

"ఒరే వెధవా? ఎంతో నీతిగా, నిజాయితీగా బతికినన్నాళ్ళు బతికినాను, ఎన్ని కష్టాలొచ్చినా ఒకర్ని మోసం చేసి కానీ, యింకొకరి మనస్సును కష్టపెట్టి కానీ ఎరగను నా కడుపున పుట్టిన నువ్వు యింత దౌష్ట్యానికి పాలు పడితే నీ మొకం చూస్తానా? నీ చేతి కూడు ముట్టానా?" అని తండ్రి నిలదీసి అడుగుతున్నట్లుంది

నారాయణ కంటి మీద రెప్ప పడకుండా చూస్తూనే ఉన్నాడు ఇన్నాళ్ళు తన కంటికి నల్లగా కనిపించిన కాకమ్మ – ఆ రోజు తెల్లగా కనిపిస్తూ ఉంది! [

